వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 02 నవంబర్ 2022

ఆసుపత్రిలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించిన జె.సి సాయికాంత్ వర్మ

ఒంటిమిట్ట నవంబర్1 ప్రభాతవార్త:

నాడు నేడు పనులను పరిశీలిస్తున్న జెసి

స్థానిక ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ఆపరిశుభ్రత లేకుండా తగిన చర్యలుతీసుకో వాలన్నారు. నాడు నేడు పనులను వేగవం తం చేయాలని ఆదేశించారు. ప్రైమరీహెల్త్ సెంటర్ నందు వైద్య సిబ్బంది ఆందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చిన పేషంట్‌లకు వైద్యం ఆందించాలాన్నారు.గ్రామాలలోసబ్ సెంటర్‌లలో వైద్య సిబ్బంది ఆందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి హిమశ్వేతా, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో చిత్తశుద్ధితో పనిచేయండి

కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు మేడా హితవు

రాజంపేట అర్బన్, నవంబరు 31 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో అంగన్వాడి కేంద్రాల్లో వివిధ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు అంకిత భావంతో పనిచేసి చిన్నారులకు తన విద్యా బుద్ధులు నేర్పించాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జు నరెడ్డి కోరారు. ఇటీవల జరిగిన అంగన్వాడి కేం ద్రాల వర్కర్‌లు, ఆయా పోస్టులకు ఎంపికైన మహి ళా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశా రు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే అంగన్వాడి కేంద్రాలను రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అందువల్ల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారంతా పిల్లలు బాల్యం నుండి పాఠశాలలకు వెళ్లేవరకు మంచిగా తీర్చిదిద్దాలని సూచించారు.

అమరజీవి ప్రాణత్యాగ ఫలితమే.. ఆంధ్రరాష్ట్ర అవతరణ

కలెక్టర్ విజయ్‌రామరాజు

రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ విజయ్‌రామారాజు, ఎస్పీ అన్బురాజన్, అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

కడప, నవంబర్ 1 ప్రభాతవార్త :

తెలుగు ప్రజలు తలెత్తుకుని గర్వంగా జీవిస్తున్నారంటే.. అది అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే అని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవ తరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వి.విజ య్ రామరాజుతో పాటు జిల్లా ఎస్పీ అన్బురాజన్, జేసి సాయికాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్ర జలకు ఈ రోజు నిజమైన పండుగ రోజు అన్నారు. మన సంస్కృతిని, మన పూర్వీ కులు మనకు ఇచ్చిన గౌరవాన్ని కొనసాగించడానికి, తెలుగు ప్రముఖులను స్మరిం చుకోవడానికి ఇదొక వేదిక అన్నారు. త్యాగధనుల చరిత్రను స్మరించుకుంటూ.. భవిష్యత్తుకు దిశానిర్దేశాలు ఎంచుకోవటానికి నవంబర్ ఒకటవ తేదీ ఒక గొప్ప అవ కాశం అన్నారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే ఈ రోజు మన తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిందని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణభూతుడయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా తెలుగు రాష్ట్రాలు మొత్తం అమరజీవి త్యాగ నిరతికి ఋణపడి వున్నాయన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో.. తెలు గు జాతి నిండు గౌరవంతో పాటు మన రాష్ట్రంలో ప్రస్ఫుటంగా అభివృద్ధి కనిపిం చాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల వారి అవసరాలను గుర్తిం చి ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. సమైక్యాంధ్ర నుండి తె లంగాణా, నవ్యాంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత.. ప్రస్తుతం మన రాష్ట్రం ఆర్థి కంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయం, విద్యా, వైద్యం, సంక్షేమం, ఉపాధి, పారిశ్రామికం ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి సాది స్తూ ముందడుగు వేసేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. అందుకోసం ప్రతిఒక్కరూ మన జాతీయ నాయకుల కృషి ఫలితాలను ఆదర్శంగా తీసుకుని.. ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. జేసి సాయికాంత్ వర్మ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు పొట్టిశ్రీరాములుగారు ఆత్మార్పణ చేసిన ఈ రోజును మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహిం చుకుంటున్నామన్నారు. ఉన్నత విద్యావంతులు అయిన పొట్టి శ్రీరాములు స్వాతం త్ర్య ఉద్యమంలో కూడా ప్రధాన భూమిక పోషించారన్నారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, వారి సమాన హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతూ.. వారి అభివృద్ధికి బాటలు వేస్తూ.. నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినో త్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం హర్షణీయం అన్నారు. కార్యక్రమానికి ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేయగా.. అనంతరం పొట్టిశ్రీరాములు చిత్రప టానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ విజయ్ రామరాజు

కలెక్టరేట్ లోని స్పందన హాలులో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రారంభానికి ముందుగా.. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్పీ అన్బు రాజన్, జేసి సాయికాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్.. లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ గీతాన్ని ఆలపించించారు. అంతకుముందు పోలీసులచే వారు గౌరవవందనం స్వీక రించారు. ఈ కార్యక్రమంలో వారు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ, డిఆర్డీఏ, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు , కృష్ణయ్య, రాణి, సిపివో వెంకటరావు, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

-రాష్ట్రాభివృద్ధికి 13 జిల్లాలను 26 జిల్లాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుంది

-సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

-ఆంధ్రరాష్ట్ర సాధనకు కృషి చేసిన మహనీయులును ఆదర్శంగా తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ -ఆకేపాటి అమరనాధరెడ్డి -జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి.నవంబర్ 01 ప్రభాతవార్త

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ పేరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎఎస్పీ డాక్టర్ రాజకమల్, పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు నేడు తలెత్తుకుని గర్వంగా జీవిస్తున్నారంటే అది అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగఫలితమేనన్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు మద్రాస్ లో శ్రీపొట్టిశ్రీరాములు58 రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరులయ్యారన్నారు. ఆయన ఆత్మార్పణ తర్వాత ఆంధ్ర ప్రాంత జిల్లాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగింది. దీంతో తెలంగాణాతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందన్నారు. దేశంలోనే భాషాయుక్తంగా ఏర్పడిన ప్రథమ రాష్ట్ర మన ఆంధ్రప్రదేశ్. మన పూర్వీకులు మనకిచ్చిన గౌరవాన్ని కొనసాగించడానికి తెలుగు ప్రముఖులను స్మరించుకోవడానికి ఇది ఒక వేదిక అన్నారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్‌లో రెండు రాష్ట్రాలుగా విభజించినప్పటికి తెలుగువారి ఆత్మగౌరవం కాపాడటానికి ఆంధ్రరాష్ట్రం కోసం పోరాడిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాఫలంతో పాటు అనేక మంది పోరాట ఫలితంతో ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమాలు ద్వారా నూతన జిల్లాలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు.

అనంతరం జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డి మాట్లాడుతూ గతంలో ఆంధ్రరాష్ట్రం గురించి ప్రపంచం నలుమూలల తెలిసిందన్నారు. తెలుగు ప్రజలందురూ ఒక బాష మాట్లాడుతూ ఒకే ప్రాంతంలో ఉండాలని ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఆంధ్రరాష్ట్రమన్నారు. గతంలో పాలించిన ముఖ్యమంత్రులందరు హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టిపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రానికి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గతంలో జరిగిన విభజన మళ్లీ జరగకూడదని 13 జిల్లాలను 26 జిల్లాలు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మన ముఖ్యమంత్రి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలందరు సహకరించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అనంతరం రాయచోటి పట్టణంలోని మాసాపేటకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు అల్లాబకస్, వినయతుల్లాలను ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డీఈవో రాఘవరెడ్డి, తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, అదికారులు పాల్గొన్నారు.

నందలూరు భూ ఆక్రమణ వ్యవహారంలో విఆర్ఒ సస్పెన్షన్

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఛార్జ్‌మెమో? - జిల్లా కలెక్టర్ గిరీషా ఉత్తర్వులు

ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం

'వార్త' ప్రభావం

రాజంపేట అర్బన్, నవంబరు 31 ప్రభాతవార్త

నందలూరులో ఆక్రమించిన భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూశాఖ, గతనెల 27న 'వార్త' దినపత్రికలో వెలువడిన కథనం

మండల కేంద్రమైన నందలూరులో భూ ఆక్రమణ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్థానిక విఆర్ఒ వెంగయ్యను సస్పెన్షన్ చేసి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశా రు. అలాగే ఈ భూ ఆక్రమణ వ్యవహా రంలో చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇన్‌స్పె క్టర్‌పై కూడ చర్యలకు రంగం సిద్ధమైనట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. 'వార్త' దినపత్రికలో గతనెల 27న 'నందలూరులో 10 కోట్ల విలు వైన ప్రభుత్వ భూమి కబ్జా' శీర్షికన వార్త వెలువడిన విషయం తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ గిరీషా విచా రణకు ఆదేశించారు. అంతేగాకుండా స్థానిక వైకాపా నాయ కులు కూడ ఈ భూ ఆక్రమణపై రాజంపేటకు వచ్చిన కలెక్ట ర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ రాజంపేట ఆర్‌డిఒ ఎం.కోదండరామిరెడ్డితో భూ ఆక్రమణపై మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మౌఖికంగా ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి నందలూరు తహశిల్దారు ఉదయ్‌కుమార్‌రాజు ఆక్రమించిన భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో ఎవరూ ప్రవేశించరాదంటూ హెచ్చరిక బోర్డును నాటారు. నందలూరు రెవెన్యూ స్థలంలో సర్వేనం బరు 1160/ఎ4లో 3.16 ఎకరాల భూమి ఆక్రమణ వ్యవ హారంపై తహశిల్దారు జిల్లా కలెక్టర్‌కు నవివేదిక పంపారు. ఈ నివేదికను పరిశీలించిన జిల్లా కలెక్ట్ విఆర్ఒపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇప్పటికే ఆర్‌డిఒ నందలూరు భూ ఆక్రమణపై విచారించి ఎవరు భూ ఆక్రమణలకు పాల్పడ్డారో వారిపై చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో నందలూ రు భూ ఆక్రమణపై క్రిమినల్ కేసు నమోదు అయ్యే అవకాశా లు కనిపిస్తున్నాయి. నందలూరు విఆర్ఒ వెంగయ్య సస్పెన్ష న్ ఉత్తర్వులు ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి ద్రవీకరించారు.

నిరు పేదలకు భూములు ఇచ్చేందుకు చర్యలు చేపట్టండి

-ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అర్బన్.నవంబర్ 01 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గంలో భూమిలేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చేందుకు తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తహశీల్దార్‌లను, రెవెన్యూ సిబ్బందిని కోరారు. మంగళవారం తన పార్టీ కార్యాలయంలో తహశీల్దార్‌లు ఎంపిడివోల మున్సిపల్ కమీషనర్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర భూ సర్వే పనులను పక్కాగా చేపట్టగలిగితే 90 శాతానికి పైగా భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అసైన్‌మెంట్ కమిటీ సమావేశాల ద్వారా భూమి లేని పేదలకు భూమి ఇచ్చేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. సంబేపల్లె మండలంలోని ప్రకాష్‌నగర్ కాలనీ జెడ్‌హెచ్‌బిసి ఎక్‌సాల్ పట్టాభూముల సమస్య పెద్ద బిడికీలో అసైన్‌మెంట్ భూములు సమస్యలను ఇళ్లపట్టాలు, చిన్నమండెలంలోని దిగువ గొట్టివీడు సోత్రియం భూముల సమస్యలను సమగ్ర భూ సర్వే ద్వారా ఎన్నో ఏళ్లగా ఎదుర్కొంటున్న వారి సమస్యలను పరిష్కరించి అర్హులయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువు గోపగుడిపల్లె గ్రామాలలోని భూ సమస్యలపై ఆయన చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశబెట్టిన సమగ్ర భూ సర్వేతో భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం ఉండదని క్షేత్ర స్థాయిలో భూమి వివరాలు అత్యంత పారదర్శకంగా రికార్డు చేయడం జరుగుతుందన్నారు. సర్వేను చురుగ్గా కొనసాగించాలని ఆయన సూచించారు.

విధులపట్ల అంకితాభావంతో పనిచేయాలి

-ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

గాలివీడు.నవంబర్ 01 ప్రభాతవార్త

విధులపట్ల అంకితాభావంతో పనిచే యాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు పోలీస్ సిబ్బందికి సూచిం చారు. మంగళవారం అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్, రాయచోటి డిఎస్పీ శ్రీధర్‌తో కలసి గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో కలియతిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ దైవాదీనంతో కలసి పోలీస్ శిక్షణా కేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అందుకు గాను కుంచిబండ వద్దగల సర్వే నంబర్ 409లో ఉన్న 40 ఎకరాలు ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉన్నట్లుగా అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్యానికి..మూడు ముళ్లు

- బాలలకు పెళ్లి సంకెళ్ళు వేస్తున్న కన్నవారు - ఏటా పెరుగుతున్న చిన్నారి పెళ్ళికూతుళ్ళు

పీలేరు, నవంబర్ 1 ప్రభాతవార్త :

"ఆడుకోవాల్సిన 'బాల్యం' బంధీ అయిపోతుంది... ముక్కుపచ్చలారని చిన్నారులు మూడు ముళ్ళ పేరిట పెళ్ళిపీట లను ఎక్కించేస్తున్నారు. తల్లిదండ్రుల అమాయకత్వమో, వెక్కిరిస్తున్న పేదరికమో...కారణం ఏదైనా కావొచ్చు పల్లెల్లో ఇంకా బాల్యా వివాహనాలు జరుగుతూనే ఉన్నాయి... చాటు మాటున..గ్రామీణ ప్రాంతాల్లో లోలోపల ఇలా జరుగుతూనే ఉన్నాయి...అడ్డుకట్ట వేసేదెవరు..ఆపెదెవరు...పీలేరు నియో జకవర్గంలో బాల్య వివాహలకు అడ్డూ, అదుపు లేకుండా పో తోంది. వీటిని అరికట్టాల్సిన స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారు లు, ఇతర శాఖల పట్టీపట్టనట్లుగా వ్యవహరించడం విమర్శల కు తావిస్తోంది. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభు త్వం, జిల్లా, మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసిం ది. ఇవి ఎప్పటికీ అమలులో ఉండే విధంగా చర్యలు తీసు కొంది. ఈ కమిటీకి కొన్ని అధికారులను కల్పించింది. జిల్లా ల్లో కలెక్టర్, ఎస్పి, ఐసిడిఎస్ పీడి, డిఎంఅండ్‌హెచ్‌ఓలు పర్యవేక్షించేందుకు ఉంటారు. డివిజన్‌లో ఆర్డీఓ, డిఎస్పి, సిడిపిఓలు అదే విధంగా మండల స్థాయిలో తహశీల్దార్, సిడిపిఓ, ఎస్ఐ, వైద్యాధికారి, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు కమిటీలో ఉంటారు. అయితే బాల్య వివాహ లను అరికట్టడంలో కీలక పాత్ర పోసించాల్సింది మండల కమిటీలే కానీ అంగన్‌వాడీలు, గ్రామ పంచాయితీ కార్యదర్శు లు బాల్య వివాహాలపై శ్రద్ధ కనపరచకపోవడం విశేషం. ఈ నెలలో వివాహాల సీజన్ కావడంతో గుట్టుగా గ్రామీణ ప్రాం తాల్లో మేనరికాల పేరుతో బాల్యవివాహాలు జరుగుతున్నా యి. పోలీసులు, అంగన్‌వాడీలు, స్వచ్ఛంద సంస్థలు మా త్రం అప్రమత్తం కావడం లేదు. బాల్య వివాహాలపై నియోజ కవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, కళాజాత కార్యక్రమాలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నిర్లక్ష్య రాస్యతకు నిలయమైన తాండా ప్రాంతాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో వంటి వాటిల్లో బాల్యవివాహాలకు అడ్డూ అదుపు లేకుండా పోయాయి. ఇక్కడ యువజన, మహిళా సంఘాలు ఉన్నా వాటి వానికిని కాపా డుకునేందుకు వారు పని చేస్తున్నట్లు అర్థమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహరాలు నిర్మూలించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. వైద్యా ధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, అంగన్‌వాడీలు సమిష్టిగా పని చేయాల్సింది పోయి వారి మధ్య సమన్వయం లేకుండా పోయింది. అంతేగాక వీటికి మూలకారణం నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, ముఖ్యంగా తల్లిదండ్రులు నిర్లక్ష్యరాస్యులు కావడంతోనే ఈ సమస్య ఎదు రవుతోంది. వారికి ఆడపిల్లల వయస్సు పై అవగాహన లేకపో వడంతో తమ నెత్తిన భారం దించుకోవడానికి తొందరపడుతు న్నారు. ఇదే సమయంలోని కొందరు ఆసరా చేసుకొని వివా హాలు చేసుకొంటున్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేర మని అందుకు శిక్షలు ఉంటాయన్నది వీరికి తెలియదు. ఈ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నది నగ్నసత్యం. బాల్యవివాహాలపై గ్రా మాల్లో ఉన్న అంగన్‌వాడీలు, గ్రామ సేవకులు, గ్రామస్థాయి అధికారులు ఉన్నతస్థాయి అధికారులకు సమాచారం అదిం చడం లేదు. ఇక ఐసిడిఎస, మహిళా సమతా సొసైటీలు కేవలం తూతూ మంత్రంగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని ఆరోపణలు ఉన్నాయి. వయస్సుకు తక్కువుగా ఉంటే వారి బాలల కిందకే వస్తారు. ఇలాంటి పెళ్ళిళ్ళకు హాజరైన వారిని కూడా శిక్షించే అవకాశం ఉంది. ఇందుకు రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష, రూ.లక్ష వరకు జరిమాన ఉంటుంది. చట్టాలు ఇంత పకడ్బందీగా ఉన్నా బాల్య వివాహాలు అగకపో వడానికి కారనాలు చటాటలను అమలు చేయడంలో అధికా రులు చిత్త శుద్ధితో పనిచేయక పోవడమేనని విమర్శలు విని పిస్తున్నాయి. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెం టనే అధికారులు అక్కడికి హాడావుడిగా వెళ్ళి వారికి నచ్చచె ప్పి వస్తున్నారు. కానీ వారు వెళ్ళిన తరువాత గుట్టుచప్పుడు కాకుండా పెళ్ళి చేసినా ఏమీ చేయలేక పోవడంతో గ్రామాల్లో ఈ చట్టమంటే భయం లేకుండా పోయింది. కఠినమైన నిర్ణ యం, చర్యలు తీసుకోవడంలో వెనుకంజు వేస్తున్నారు. పెళ్ళి జరిగిపోయింది. కాబట్టి ఏం చేసినా బాగుండదని వారు వెనుకాడుతున్నారు. ఏది ఏమైనా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

తేలికపాటి వర్షాలకే తడుస్తున్న వేరుశనగ పంట

IIIలో

ఆలయాల మాణ్యాలూ అన్యాక్రాంతమే.. ఆక్రమణదారులకు ఆదాయం..

- దేవుళ్లకు శరగోపాలు - నిద్రావస్థలో దేవాదాయశాఖ

- ఆలయ భూములు దేవాలయాలకు చెందాలంటున్న భక్తులు



ఓబులవారిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు విలువ చేసే దేవాల యాల మాణ్యాలు (భూములు) అన్యాక్రాంతం అయ్యాయి. పాలకుల ఉదాశీనత, అధికారుల పర్యవవేక్షణ లోపం, ప్రజలలో కొరవడిన చైతన్యం వెరసి ఆలయాల మాణ్యాలు, ఇనాం భూములు ఆక్రమణలకు గురయ్యాయి. ప్రభుత్వాలు మారు తున్నాయి, పాలకులు మారుతున్నారు. ఆక్రమణదారులు మాత్రం యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు. ఇందుకు పెద్దల అండదండలు ఉండడమే కారణం. సేవాదాయశాఖ వారికి తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారనే విమర్శలు ఉన్నా యి. దేవాదాయశాఖ వారు పట్టించుకున్నప్పుడు మనం ఎందుకు గోగ్గోవడం అని మిగతా శాఖల వారు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. ఏ పండుగకో, ఉత్స వాలు వచ్చినప్పుడు పూజలు చేసి, కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరువాత దేవుళ్లను మరిచిపోతున్నారు. ఆ దేవుళ్లకు భూములున్నాయి అన్న సం గతే తెలియనట్లు ఉండిపోతున్నారు. ఇలా ఏ ఒక్కరూ తమకేమీ సంబంధం లేద న్నట్లు ఉండడంతో మాణ్యాలు ఆక్రమణదారులకు 3 పువ్వులు, 6 కాయలు అన్న ట్లు కాసుల వర్షం కురిపిస్తోంది. కోడూరు పట్టణం నడిబొడ్డున శ్రీభుజంగేశ్వర ఆలయానికి కోట్లాది రూపాయలు విలువ చేసే భ

పొరహక్కుల దినోత్సవం విజయవంతం

కలికిరి, నవంబర్ 1 ప్రభాతవార్త:

మండలంలోని కలికిరి పంచాయితీ కె.మాధిగపల్లెలో తహశీల్దార్ భాగ్యలత ఆధ్వర్యంలో జరిగిన పొరహక్కుల దినోత్సవం విజయవంతమైంది. కార్యక్రమంలో తహశీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తమ పిల్లలను ప్రతి ఒక్కరూ చదివించాలని సూచించారు. గ్రామాల్లో బాల్యవివాహాలు చేయరాదని, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు తెలియ జేశారు. ఎక్క డైనా కులస్థులు కులవివక్ష చూపుతూ పొరుల హక్కుల హరించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అలా ప్రవర్తించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఏఎస్ఐ మహబూబ్‌బాషా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండి సోదరభావంతో మెలగాలని చిన్న చిన్న విషయాలపు ఘర్షణ పడకూడదని ఆయన సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు తలెత్తితే పెద్దల సహకారంతో పరిష్కరించు కోవాలని ఆయన సూచించారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ ఆర్.ప్రతాప్ కుమార్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి మానటరింగ్ సభ్యులు గడ్డం ఏసురాజు, విఆర్ఓ విశ్వనాథ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు

కురబలకోట, నవంబర్ 1 ప్రభాతవార్త:

టిడిపి జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు మండలంలో మంగళవారం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు ఎన్‌రోల్‌మెంటు కార్యక్రమాన్ని తంబళ్ళపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. కురబలకోట, అంగళ్ళు గ్రామాల్లో ఈ కార్య క్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట తెలుగుయువత ఉపాధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాషా, మండల తెలుగు యువత అధ్యక్షులు పిఆర్.వెంకట శివ, ఎంపిటిసి సూరి, డిఆర్ వెంకట రమణారెడ్డి, రెడ్డిశేఖర్, మనోహర్, డివి. రమణ పాల్గొన్నారు.

ఎన్‌సిసికి 40మంది విద్యార్థులు ఎంపిక

కురబలకోట, నవంబర్ 1 ప్రభాతవార్త:

మిట్స్ కళాశాలలో మంగళవారం ఎన్‌సిసి క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు దేహదారుడ్య పరీక్షలు పరుగు పందాలు నిర్వహించి 40మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. చిత్తూరులోని 35వ ఆంధ్రా బెటాలియన్ సుబేదార్ గజేంద్రింగ్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగి నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాం డెంట్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జేసీ సాయికాంత్ వర్మ

పెండ్లిమర్రి, అక్టోబరు 31, ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను, పీహెచ్‌సీ గదులను, టాయిలెట్లను పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డీఎం హెచ్‌వోకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పీహెచ్‌సీలో ఎలాంటి అసౌకర్యాలు, రోగుల వార్డులలో వైరింగ్ కనెక్షన్లు సరిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కార్య క్రమంలో తహసీల్దారు ఉదయ్ బాస్కర్‌రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ వైద్యు లు ప్రసాద్, షమీరా, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆవరణలో చెత్త తొలగించండి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1, ప్రభాతవార్త

కొత్త పల్లె పంచాయితీ జనాభా దాదాపుగా 30 నుంచి 35 వేల జనాభా గల ఒక పెద్ద మేజర్ పంచాయతి, 20 మంది వార్డ్ మెంబర్లు 6మంది ఎంపీ టీసీలు ఉన్న మేజర్ పంచాయతిలో ఉన్నటువంటి చెత్త చెదారం అంతా కొత్తపల్లె పంచాయతి ఆవరణలో వేసి ఒక డంపింగ్ యార్డ్ లాగా చేస్తున్నారని, ఇప్పుడు ఎన్నిక అయిన సర్పంచ్ వచ్చినప్పటి నుంచి చెత్త చెదారం వేసి డంపింగ్ యార్డ్ పెట్టడం జరిగినదని, వీటివలన చుట్టు ప్రక్కల ఉన్నటువంటి వారికి రకరకాలుగా జబ్బులు, వ్యాధులు వచ్చే ప్రమాధమం ఉన్నదని, వర్షాకాలంలో ఈ పంచాయతిలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్‌తో చుట్టు పక్కల ఉన్నటువంటి వారికి టైఫా యిడ్, మలేరియా, డెంగ్యూ, పలురకాల అంటువ్యాధులు ప్రబలే అవ కాశా లు ఉన్నాయి కనుక డంపింగ్ యార్డ్ లాగా వున్న దానిని తీసేసి చుట్టు పక్కల ఉన్నటువంటి వారికి సాకర్యవంతంగా ఉండేవిధంగా చర్యలు తీసు కొనవలసినదిగా ఈవోపీఆర్డీకి వినతి పత్రం అందించిన తెలుగు దేశం పార్టీ బీసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేనుగోపాల్ తెలుగు దేశం పార్టీ ఎస్టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీ నరసింహులు, 37వ వార్డ్ ఇంచార్జీ మల్లేష్, సిబియన్ ఆర్మీ, వెంకట సుబ్బయ్య, మని పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

తంబళ్లపల్లె నవంబర్ 1, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీ డీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ యువత పొట్టిశ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైకాపా యువనేత ఎర్రగుండ్ల శివారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, ఐకేపీ సీసీ రమణ, రహీం, రామచంద్ర, గురు కుల ప్రిన్సిపల్, హాస్టల్ వార్డన్లు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు : టిడిపి

కురబలకోట, నవంబర్ 1 ప్రభాతవార్త:

అమరావతి కోసం రైతులు చేస్తున్న పాదయాత్ర అనుమతి రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం చెంపపెట్టులాంటిదని టిడిపి తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం అంగళ్ళులో మాట్లాడుతూ రాజధాని కోసం రైతులు చేస్తున్న పాదయాత్రను అడుగడుగునా అడ్డుకొని లేనిపోని ఇబ్బందుల సృష్టించడం భావ్యం కాదన్నారు. వేలాది ఎకరాల భూములు రాజధాని కోసం ఇచ్చిన రైతులు ఏకైక రాజధాని కోసం పాదయాత్ర చేస్తుంటే ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్ర ప్రభుత్వం నానా యాగి చేసి ప్రజలను ఏమార్చాలని చూడడం మానుకోవాలని ఆయన అన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వం ఆగడాలను గమనిస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

భూమి కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త

వేంపల్లె-రాయచోటి జాతీయ రహదారికి రోడ్డుకు ఇరువైపులా భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని జేసీ తమీం అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో జాతీయ రహదారులకు రోడ్డు కోల్పోయిన లబ్ధిదారులతో అవార్డు, ఎంక్వైరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 2018-2020 భూములు రిజిస్ట్రేషన్ ప్రకారం స్క్వేర్ యాడ్‌కు 4917 పరిమారం ప్రభుత్వం అందిస్తుందన్నారు మండలంలో ఈ జాతీయ రహదారికి 9 ఎకరాల 35 సెంట్లు భూమి రోడ్డుకు పోతోందని తెలిపారు. ఏరియాలో 82 సెంట్లు ప్రభుత్వ స్థలం చుక్కల భూమికి ప్రభుత్వం పరిహారం అందిస్తుందన్నారు. ఎకరాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం నిబంధన ప్రకారం భూమి విలువను బట్టి నిబంధనల ప్రకారం నష్ట పరిహారం అందిస్తామన్నారు. కొంతలబ్ధిదారులు రోడ్డు కిరుపక్కల ఒకవైపు ఎక్కువ, మరోవైపు తక్కువ స్థలాలు పోతున్నాయని ఎక్కువ పోయే వారికి పూర్తి స్థాయిలో ఇల్లు కోల్పోతున్నామని మాకు న్యాయం చేయాలని జేసీకి విన్నవించారు. స్పందించిన ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మి, సీసీ కార్తీక ప్రభు, ఆర్ఐ సమ్మత్‌ఖాన్, కోడ్ నెంబర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాముల త్యాగమే ఆంధ్రప్రదేశ్

పీలేరు, నవంబరు 1 ప్రభాతవార్త

పొట్టిశ్రీరాముల త్యాగ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని రాష్ట్ర ఆర్య వైశ్య అదనపు ప్రధాన కార్యదర్శి మువ్వల నరసింహులు,ఉపాధ్యక్షులు వేణు గోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక వారపు సంత వద్ద పొట్టి శ్రీరాములు విగ్ర హానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి 1953 అక్టోబరు 1 ఆంధ్రరాష్ట్రం అవతరించిందని తెలిపారు. అనంతరం పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా 1956 నవంబరు1 ఆంధ్రప్రదేశ్‌గా మారిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బాలసుబ్రమణ్యం, బాలాజి గణపతి, ప్రకాష్, ఫణి రెడ్డెన్న పాల్గొన్నారు.

2001 పట్టాలు పంపిణీకి రంగం సిద్ధం

పీలేరు, నవంబరు 1 ప్రభాతవార్త

నవరత్నాలలో భాగంగా పదలంరికి ఇళ్ల కార్యక్రమంలో రెండో విడత అర్హులైన లబ్దిదారులకు 2001 మంది పట్టాలకు పంపిణీకి రంగం సిద్ధం చేసినట్లు తహశీల్దారు రవి తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 4వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక కడప రోడ్డుమార్గంలో ఎంఎం ఫంక్షన్‌హాల్‌లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. వలంటీర్ల జాబితాలో ఉన్న లబ్దిదారులు మాత్రమే హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

108లో మహిళ ప్రసవం

కేవి.పల్లె, నవంబరు 1 ప్రభాతవార్త

మండలంలోని ఎం.విపల్లె పంచాయతీ కమ్మపేట దళితవాడకు చెందిన నాగార్జున భార్య ప్రమీళ మంగళవారం 108 వాహనంలో ప్రసవించింది. పీలేరు ప్రభుత్వానికి ప్రసవం నిమిత్తం తరలిస్తుండగా మార్గమద్యంలో 108 వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డను 108 సిబ్బంది నాగేశ్వరనాయక్, శివ ప్రసాద్ వారిని సురక్షితంగా పీలేరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

హాస్టల్స్‌లో మెనూ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా

మదనపల్లెక్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లో కనీస మౌలిక వసతులు కల్పించాలంటూ, మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతనెల సంక్షేమ హాస్టల్స్ ధరలకు అనుగుణంగా కాస్మాటిక్ చార్జీలు పెంచాలని తెలిపినా నేటికి అవి అమలు కాలేదని వార్డెను వాపోయారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని విద్యారిపెడరేషన్ డిమాండ్ చేసింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదనీ, హాస్టల్ వార్డెన్లపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణ, కార్యదర్శి కార్తీక్, జిల్లా సహాయకార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

టీబీ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ

మదనపల్లెక్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలోని టిబి విభాగమును ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సలెంట్ డాక్టర్ డేనియల్ ప్రాంక్లిన్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 2025లోపు టిబిని అరికట్టాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్క ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు టీబీ వ్యాధిపై అవాగాహన కల్పించా లన్నారు. వ్యాధి లక్షణాలు కలవారిని ఎప్పటి కప్పుడు త్వరితగతిన గుర్తించి వ్యాధి నిర్ధారణ అయినతో క్రమం తప్పకుండా ఆరు నెలలు డాట్స్ పద్ధతిలో మందులు మింగించాలన్నారు. వ్యాధిగ్రస్తుడు మందులు మింగకుండా దగ్గినా, తుమ్మినా గాలిలో ఇతరులకు వ్యాపిస్తుందన్నారు. రోగి లక్షణాలు ఉంటే వెంటనే అన్ని ప్రభు త్వా ఆసుపత్రిలలో ఉచిత పరీక్షలు చేయించుకోని క్రమం తప్పకుండా మందులను వాడాలన్నారు. దగ్గినపుడు, తుమ్మినపుడు నోటికి గుడ్డ అడ్డంపెట్టు కోవాలని తెలిపారు. మదనపల్లె క్షయవ్యాధి నివారణ కేంద్రంలో రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నాగేంద్ర కుమార్, పిపిఎం శంకర్, మదనపల్లె టిబి యూనిట్ సబ్బంది ప్రభాకర్, సుశీల, వనజ కుమారి, జ్ఞానతిలగం పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

కమలాపురం, నవంబర్ 1, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలోని బయనపల్లె గ్రామ శివారులలో ఐచర్ వాహనంలో తీసుకెళ్తున్న వివిధ కంపెనీలకు చెందిన నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కమలాపురం, ఎస్ఈబీ అధికారి సురేష్‌రెడ్డి తెలిపారు. వీటి విలువ సుమారు రూ.5లక్షలు వరకు ఉంటుం దని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ప్రొద్దుటూరు క్రైం, నవంబర్ 1, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా 33 సైనిక స్కూళ్లలో మొత్తం 4786 సీట్లు భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరో తరగతిలో సీటు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2023 మార్చి 31 నాటికి 10 ఏళ్ల నుంచి 12 ఏళ్ల మధ్యలో ఉండాలి. 9వ తరగతికి 13 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉండి 8వ తరగతి పాసై ఉండాలి. ఆన్‌లైన్‌లో జనరల్ విద్యార్థులు రూ.650, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి. ప్రవేశ పరీక్ష జనవరి 8న దేశవ్యాప్తంగా 180 కేంద్రాల్లో ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహిస్తారు.

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు చెల్లించిన డబ్బు తిరిగి చెల్లిస్తాం

ప్రొద్దుటూరు నవంబర్ 1, ప్రభాతవార్త

గత తెలుగుదేశం ప్రభుత్వం 2018 లో టిడ్కో జిల్లా నిర్మాణం చేపట్టేందుకు లబ్దిదారుల నుండి వసూలు చేసిన ఒక కోటి 18 లక్షల 36 వేల రూపాయలను తిరిగి వారికి వారం లోగా చెల్లించేందుకు జగన్ ప్రభుత్వం అంగీకారం తెలపడం సంతోషకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లబ్దిదారులకు శుభవార్త తెలిపారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులకు అందరితోపాటు ఇంటి పట్టా నందించి ఇల్లు నిర్మించి ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు అందుకే ప్రభుత్వంతో పలు దఫాలుగా లేఖల ద్వారా 908 మంది లబ్ధి దారులకు డబ్బులు తిరిగి చెల్లించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. తన విజ్ఞప్తి మన్నించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి వారంలోగా డబ్బులు చెల్లించేందుకు సంబంధిత శాఖ అధికారుల ద్వారా సమాచారం ఇవ్వడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే 908 మంది టిడ్కో లబ్ధిదారులకు డబ్బులు తిరిగి చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసీపీ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి బిఎన్నార్ పాల్గొన్నారు.

మోసం చేసిన వారిని అరెస్టు చేస్తే దీక్షను విరమిస్తాం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 1, ప్రభాతవార్త

పొదుపు సంఘాల మహిళల డబ్బును కాజేసిన టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ ఆమె కుమార్తె ఆర్పి లలితలను తక్షణమే అరెస్టు చేస్తే తమ దీక్షలను విరమించి శిబిరాన్ని ఎత్తివేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పోలీసులకు విజ్ఞప్తి చేశారు మంగళవారం ప్రొద్దుటూరు మహిళల ఆత్మ గౌరవ దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 మంది మహిళల దాచుకున్న సొమ్మును సుమారు 32 లక్షల రూపాయలు కాల్ చేయడమే కాకుండా మహిళలపై దాడులు చేసి, టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో మహిళలను అసభ్య పదజాలంతో దూషించి దాడులు చేయడానికి మూలకారణం అయిన టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ కుటుంబ సభ్యులను తక్ష ణమే అరెస్టు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ బొందిలి కార్పొ రేషన్ డైరెక్టర్ రసపుత్ర రజని మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలను మోసం చేసి వారి సొమ్మును కాజేసిన టిడిపి మహిళా పట్టణ అధ్యక్షులు భోగాల లక్ష్మీనారాయణమ్మను ఆమె కుమార్తె ఆర్పి లలితను తక్షణమే అరెస్టు చేసి మహిళల సొమ్మును రికవరీ చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో నాటక కళాఅకాడమీ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీదేవి, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉమామహే శ్వరి, దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు. మహిళలకు సంఘీ భావంగా 26వార్డు మహిళలు, తొగటవీర క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ రవి, కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, వైసిపి నాయకులు పాలగిరి ఖాజా, నరసింహారావు తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

వడ్డీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

- సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్

కడప ఏడురోడ్లు, నవంబరు 1, ప్రభాతవార్త:

పేదలు వడ్డీలు కడుతూ మరింత పేదలుగా మారిపోతున్నారని, సమాజంలోని ధనికులు వడ్డీ రహిత రుణాలు అందజేస్తే నిరుపేదలు, మధ్య తరగతి వ్యాపారస్థులుగా మారుతారని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో కాలనీ మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైతుల్ మాల్ ద్వారా 37మంది చిరు వ్యాపారస్థులకు వడ్డీ రహిత రుణాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ పొరుగు వారి కష్టాలు తెలుసుకుంటూ ఒకరినొకరు ఆదుకున్నప్పుడు ఉన్నతమైన సమాజం నిర్మించవచ్చని సమాజంలోని ధనిక వర్గం చిరు వ్యాపారస్థులు, నిరుపేదలను ఆదుకున్నప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అమీన్ హాస్పిటల్ అధినేత నయీం, ప్రభుత్వ అధికారులు చాంద్‌బాషా, కరీముల్లా, ఉపాధ్యాయ సంఘ నాయకులు హాజీ అబ్దుల్ హకీంసాహెబ్, సికందర్ ఆటోమార్ట్ అధినేత సికందర్ బైతుల్‌మాల్ కమిటీ సభ్యులు మత పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

కడప ఏడురోడ్లు, నవంబరు 1, ప్రభాతవార్త:

కడప నగరంలోని సబ్ జైలు దగ్గర ఉన్న ఉస్మాన్ మస్జీద్‌లో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాల గురించి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యులుగా హైదరాబాదు నుంచి మదరసా ఏ రషీదియా ప్రిన్సిపల్ ముఫ్తి అహ్మదుల్లా నిసార్, సభాధ్యక్షులుగా కడప ఇస్లామిక్ సొసైటీ ఛైర్మన్ షేక్‌మస్తాన్ సాహెబ్, గౌరవ అతిథులు ఉమేర్ జ్యువెలర్స్ అధినేత షేక్ అల్లాబకాష్, అప్పర్ ఖాన్ ఫౌండేషన్ ఛైర్మన్ అప్పర ఖాన్, అమీన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ నయీం, ఏపీ ట్రాన్స్‌కో ఏడీ చాంద్‌బాషా, నజీర్ అహ్మద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 1220 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి రూ. 10వేలు, 2వ బహుమతి రూ.5 వేలు, 3వ బహుమతి రూ.3 వేలు, జూనియర్ విజేతలకు వరుసగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు ఉర్దూ, తెలుగు భాషల్లో పాల్గొన్న విద్యార్థులకు మదరసా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అతిథులచే పంపిణీ చేశారు. అనంతరం అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ కన్వీనర్ సయ్యద్ అహ్మద్ (బాబుబాయ్), మదరస ఉస్మాన్ ప్రిన్సిపల్ ముఫ్తీ అబ్దుల్‌వదుద్ నదివి, పాల్గొన్నారు.

తెల్ల పొడలను గుర్తించండి

వల్లూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త

స్పర్శ లేని తెల్ల పొడలను గుర్తించి వైద్యం అందించాలని జిల్లా లేపనటరీ ఆఫీసర్ ఖాదర్ బాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లకు నిర్వహిం చిన లెప్రసీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 31 వరకు తెల్లపొడల నివారణ కొరకు ఆశా వర్కర్లకు తరగతులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు వెళ్లి తెల్లపొడలు ఉన్న వారిని గుర్తించి వాటిలో స్పర్శ లేని తెల్లమచ్చల గల వారికి వైద్యం అందిం చాలని ఆశా వర్కర్లకు సూచించారు. కాన్పుల గదిని పరిశీలించారు. కార్యక్రమంలో డా.ప్రసన్నలక్ష్మీ, డా.ఫణీంద్ర, సీహెచ్‌వో వేణుగోపాలరావు, హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి, నిర్మల, మమత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయని వాలంటీర్లు

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పని చేయాలన్న మాట పెడచెవిన పెట్టకుండా ప్రతి వాలంటీరు ప్రతినెల మొదటి రోజున ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భాగం గానే మదనపల్లె పట్టణంలో మంగళవారం ఉదయం నుంచి ఓ మోస్తారుగా కురుస్తున్న వర్షానికి సైతం లెక్కచేయకుండా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారు. అర్హులైన లబ్దిదారులకు సకాలంలో పథకాలను అంద జేయడం లక్ష్

తేలికపాటి వర్షాలకే తడుస్తున్న వేరుశనగ పంట

తంబళ్లపల్లె నవంబర్ 1, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలంలోని రైతాంగానికి జీవనాధారమైన మెట్ట సాగు వేరుశనగ పంట. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఖర్చులకు భయపడి అరా కొర వేసుకున్న వేరుశనగ పంటలు నూర్పిడి సమయంలో తుపాను వర్ష ప్రభావంతో పొలాల్లో వేరు శనగ చెట్లు తడిసి పోతున్నాయి. మండలంలోని కోసువారిపల్లె, బాలిరెడ్డిగారిపల్లె, కన్నెమడుగు, ఎద్దులవారిపల్లె, ఎర్రసానిపల్లె, పంచాలమర్రి, గోపిదిన్నె, మర్రిమాకులపల్లి, రేణిమాకులపల్లి, కుక్కరాజుపల్లి, వేరుశనగ పంటలు రైతులు సాగు చేశారు. ఎకరాకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు దుక్కి, విత్తనాలు, ఎరువులు, నూర్పిడి కూలీల కోసం అప్పులు చేసి సాగు చేశారు. అయితే అతివృష్టి, అనావృష్టి కారణంగా అనుకున్న స్థాయిలో వేరుశనగ పంట దిగుబడి రైతుల చేతికి అందలేదు. సాధక బాధలు పడిన రైతుకు నేడు ఎకరాకు 4 నుంచి 5 బస్తాలకు మించి దిగుబడి వచ్చే సూచనలు కానరాలేదు. విధిలేని పరిస్థితుల్లో పండిన అరకొరా పంటను తుఫాను వర్షం నుంచి కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేరుశనగ పంటతో నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రూ.88 కోట్లతో జలజీవన్ అభివృద్ధి పనులు ముమ్మరం : డీఈ

తంబళ్లపల్లె నవంబర్ 1, ప్రభాతవార్త

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సౌజన్యంతో నియోజకవర్గంలోని 6 మండలాల్లో రూ.88.36 కోట్ల నిధులతో జలజీవన్ అభివృద్ధి పనులు ముమ్మరం గా జరుగుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీహరి తెలిపారు. మంగళవారం స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో జలజీవన్ పథకంలో 1331 గాను రూ. 39.90 కోట్లు నిధులతో డ్రైనేజీ పనులు, తాగునీటి కుళాయిలు, పైపులైన్లు, పైపులైన్ల మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. జేజేఎం ఆఫ్ మెంటేషన్ కింద పెద్ద తిప్పసముద్రం, పెద్దమండెం మండలాలకు 46 పనులకు గాను రూ.7.12 కోట్లతో అదనపు నిర్మాణ పనులు టెండరు దశలో ఉన్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు 78 పనులకు రూ.2.34 కోట్లతో నియోజకవర్గంలోని ఆరు మండలాల సచివాలయాల పరిధిలో నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో 17 పూర్తయ్యాయని, 9 రూఫ్ లెవెల్, 25 ఫినిషింగ్ స్టేజ్, 3 స్లాబ్, 12 బేస్‌మెంట్, 21 ఎర్త్ వర్క్, 5 సైట్ ప్రాబ్లం వల్ల ప్రారంభం కాలేదని త్వరలో వంద శాతం పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. మల్లయ్య కొండ అభివృద్ధి పనులతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి కావడానికి సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి ఇంటికి నీరు అందించాలని తలంచిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి కల సాకారం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏఈ అశోక్, మెకానిక్ మాధవరెడ్డి ఉన్నారు.

పని భారంతో అధికారులు హైరానా..!

తంబళ్లపల్లె నవంబర్ 1, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండల తహసీల్దారు కార్యాలయంలో అధికారులు లేక పని భారం ఎక్కువై హైరానా పడుతున్నారు. ఓ వైపు ముంచుకొస్తున్న పట్టభద్రుల ఓటర్ల గుర్తింపు సమయం మరో వైపు జగనన్న భూ రీసర్వే, వీడియో కాన్ఫ రెన్స్‌లు, జగనన్న లేఔట్లు ఇల్ల స్థలాల పంపిణీ, ఇంకో వైపు మండలంలో చోటు చేసుకున్న భియ్యం స్కాంతో డీలర్లకు అందని పౌరసరఫరాలతో పాటు రైతులు, కక్షిదారుల సమస్యలతో మండల తహసీల్దారు కార్యాలయ అధికారులు సతమతమవుతున్నారు. డీటీ సస్పెండ్ కావడంతో తహసీల్దారు కళావతికి ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. మంగళ వారం తంబళ్లపల్లె, పెద్దమండెం మండ లాలకు చెందిన కొందరు స్టోర్ డీలర్లు తమకు పౌరసరఫరాలు అందలేదని ఫిర్యాదు చేశారు. దీనికి తోడు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు కార్యక్రమం ముమ్మరం చేయక తప్పింది కాదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పనులు చక్క బెట్టడానికి ఒక్క ఆర్ఐ రవి, జూనియర్ అసిస్టెంట్ తప్ప ఎవరూ లేరు. గతం లోనూ డీటీల స్థానంలో ఎన్నికల డీటీ ప్రసాద్ ఒక్కడే ఉండి పౌరసరఫరాల అదనపు బాధ్యతలతో పర్యవేక్షణ చేయలేక బియ్యం స్కాంలో ఇరుక్కొని చేతులు కాల్చుకున్నాడు. మండలంలో అధికారుల కొరతతో జరగాల్సిన అధికారిక కార్య క్రమాలు ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డీటీలతో పాటు రెగ్యులర్ సర్వేయర్, సిబ్బందిని నియమించకపోతే ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు.

రాయలసీమ సత్యాగ్రహం కరపత్రాలు విడుదల

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1, ప్రభాతవార్త

స్థానిక నాగార్జున ఐటిఐ కాలేజీ నందు నవంబర్ 16వ తేదీ విజయవాడలో జరిగే రాయలసీమ సత్యాగ్రహం కర పత్రాలు విద్యార్థులతో కలిసి రాయలసీమ పరిరక్షణ అధ్యక్షులు రాయలసీమ దళిత సంఘం నాయకులు అప్పపాగుల, రాయలసీమ విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీహరి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందే కోస్తాంధ్ర నాయకులకు రాయలసీమకు జరిగిన ఒప్పంద పత్రమని ,కానీ దీనిని 70 ఏళ్లు పూర్తి అయినా, ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని, రాయలసీమలో రాజధాని ఉండి ఉంటే విద్యార్థులు చదువుకున్న తర్వాత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలకు వలస పోకుండా రాయలసీమలోనే ఉద్యోగ అవకాశాలు పొందేవారని అన్నారు.

సహజ విపత్తుల పరిశోధన కేంద్రం ప్రారంభం

ఉప కులపతి ఆచార్య మునగల కళావతి

వైవీయూ నవంబర్ 1, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో "ఇంకుబేషన్ సెంటర్ ఫర్ మెటీరియల్ సైన్స్ అండ్ మిటిగేషన్ ఆఫ్ న్యాచురల్ డిజాస్టర్" కేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య మునగల కళావతి, కుల సచివులు ఆచార్య డి విజయరాఘవ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. భౌతిక శాస్త్ర శాఖ ఆచార్యులు, విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు కే కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ 300 కిలోమీటర్ల రేడియేషన్తో ఉరుములు మెరుపులను కనుగొనవచ్చన్నారు. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ మరియు వైయు జరిగిన ఎంఓయూ మేరకు రూ.య80 లక్షల విలువచేసే పరిశోధన పరికరాలను విద్యాలయానికి ఇవ్వనున్నారని తెలిపారు. పర్యావరణ స్థితిగతులు దేశవ్యాప్తంగా ఎలా ఉన్నది తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆచార్య కేకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ విశ్వ విద్యాలయ కుల సచివులు ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ఆచార్యవై నజీర్ అహ్మద్, పాలక మండలి సభ్యులు డా.వై.పి సుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎన్ ఈశ్వర్‌రెడ్డి, భౌతిక శాస్త్ర సహ ఆచార్యులు డాక్టర్ రాఘవేంద్ర, డా.లక్ష్మీ ప్రసాద్, డా.కృష్ణా రావు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు సక్రమంగా అందజేయాలి

దువ్వూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆరోగ్య పథకాలు సక్రమంగా అమలు చేయాలని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డా.షమీరా అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నవంబరులో ఫ్యామిలీ ఫిజిషియన్ కాంటెస్ట్ అనేపథకం ప్రవేశపెట్టిం దని వాటిలో ఆశాల పాత్రను వివరించారు. ఈనెల 15న కుష్టు వ్యాధిపై సర్వే జరుగుతుందని వాటిపై అవగాహన కల్పించారు. 9న జరిగే ప్రధాన మంత్రి మాతృత్వ యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి గర్భవతులందరూ పీహెచ్‌సీకి వచ్చేలా చూడాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు, పౌష్టికాహారం, పరిసరాల పరి శుభ్రత గురించి తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్య సిబ్బంది శివరాం, మురళీ, మేరీ సువర్ణ పాల్గొన్నారు.

డా॥ వైఎస్ఆర్ఎఫ్‌యూలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వైవీయూ నవంబర్ 1, ప్రభాతవార్త

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. తొలుత పొట్టి శ్రీరాములు పటానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని కొని యాడారు. తెలుగు వాడి గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి పొట్టి శ్రీరాములుఅని, రాష్ట్రంలో అంటరానితనం నిర్మూలన గావించేందుకు ఆయన సల్పిన కృషి ఎనలేదని కొనియాడారు.

తెలుగు వారందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆశయంతో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి, అశువులు బాశారు. ఆ మహనీయుని ప్రాణ త్యాగం తెలుగుజాతి పురోభివృద్ధికి ఆదర్శం అని తెలియజేశారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ప్రాణత్యాగం ఫలితంగా మనకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా అవతరించిందని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపర్డెంట్ పవన్ కుమార్ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేటాయించిన లే అవుట్‌ల ప్రకారం ప్లాట్లు చూపండి

కడప కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

కడప నగరం చెమ్ముమియాపేట గ్రామ పొలం సర్వే నెంబరు 590లో 1.02 ఎకరాలలో 2008 సంవత్సరంలో 35 మందికి నిరుపేదలు ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 2 సెంట్లు చొప్పున పట్టాలివ్వడం జరిగిందని వెంపటి రామలక్షుమ్మ, ఎం.సుహాసిని, వి.శ్రీనివాసులు అన్నారు. 1994 నుంచి పట్టాదారులమైన మేము మంత్రులు, అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు కేటాయించిన లే అవుట్ ప్రకారం ప్లాట్లు చూపించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సు

జమ్మలమడుగు, నవంబరు 1, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నుంచి తిరువణ్ణామలై (అరుణాచలం)కు కార్తీక మాసంలో కార్తీక సోమవారం గిరి ప్రదరక్షణ కోసం బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని జమ్మలమడుగు డిపో మేనేజర్ తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు జమ్మలమడుగు నుంచి బయలుదేరి ఉదయం 6 గంటలకు తిరువణ్ణామలై చేరుకుతుందన్నారు. మరలా సోమవారం రాత్రి 7 గంటలకు బయలుదేరి ఉదయం 6 గంటలకు జమ్మలమడుగు చేరుతుందన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

కమలాపురం, నవంబరు 1, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు గత నెల 29వ తేదీన రేణిగుంటలో జరిగిన టంగ్-2 ఎంఓడీ, డీవో కరాటేలో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయికి బి.దీక్షిత, చందనప్రియలు స్వర్ణ పతకం సాధించారు. నవంబరు 3వ తేదీన కేరళలో జరిగే జాతీయ ఎస్థాయి పోటీలకు హాజరవుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ జి.తులసమ్మ తెలిపారు. కళాశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయినిలు ఆయిన చంద్రకళ, ఝాన్సి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఏళ్లు గడుస్తున్నా తీరని రైల్వేగేటు సమస్య

కమలాపురం, నవంబరు 1, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలోని ఏకైక ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే గేటు నిత్యం ఏదో ఒక పనితో ఎక్కువ సమయం మూసి ఉంచుతూ ఉండడం ఈ సమస్య గురించి ఏళ్ల తరబడి వాగ్దానాలకే పరిమితం అవ్వడంతో అంబులెన్స్ కోసం ఎదురుచూసి రైల్వే ట్రాక్‌కు అవతల వైపు నుంచి స్టేషన్‌ను ఆటోలో గేటు వరకు తరలించి ట్రాక్‌పై చేతులు పట్టుకొని నడిపించుకొని అంబులెన్స్ వరకు రావాల్సిన గత్యంతరం ఈ రాత్రి 10 గంటల సమయంలో ప్రభాత వార్త కెమెరాకు కనిపించింది. రోగులే అతి కష్టం మీద అంబులెన్స్ వరకు చేరుకోవడం చూపరులను బాధించింది. ఇలాంటి అత్యవసర సమయంలో కూడా రైల్వే ట్రాక్‌కు ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం మన ఖర్మ అని ట్రాక్ దగ్గర ఆగి ఉన్న వాహనదారులు చెప్పుకోవడం గమనార్హం.

పుత్తాను కలిసిన ముదిరాజ్ యువసేన సభ్యులు

కమలాపురం, నవంబరు 1, ప్రభాతవార్త:

ముదిరాజ్ యువసేన కడప జిల్లా ప్రెసిడెంట్ రాము ముదిరాజ్ యువసేన సభ్యులు కమలాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జి పుత్తా నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింమారెడ్డి ముదిరాజ్‌లకు ఎలాంటి సహకారం కావాలన్నా చేస్తానని మాట ఇచ్చారు.

బస్సును ఢీకొన్న టిప్పర్

జమ్మలమడుగు, నవంబరు 1, ప్రభాతవార్త:

ఆర్టీసీ పల్లె వెలుగు బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటన మంగళవారం జమ్మలమడుగులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు జమ్మలమడుగు టౌన్‌లో ముద్దనూరు నుంచి జమ్మలమడుగుకు వస్తున్న ఆర్టీసీ బస్సు సాయిబాబా దేవా లయం వద్ద పక్కన నిలబెట్టుకొని ప్యాసింజర్లను దించుతున్న సమయంలో వెనక నుంచి టిప్పర్ బస్సును ఢీకొట్టడం జరిగింది. ప్యాసింజర్లకు ఎటువంటి ప్రమాదం జరగలేదు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వైసిపికి లేదు

నందలూరు, నవంబరు 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేయడానికి నైతిక అర్హత లేదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నందలూరు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా పట్టభద్రుల నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 7 చివరి తేదీ అని, పట్ట భద్రుల అందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవడాలని అన్నారు. 2019 అక్టోబరు 1 నాటికి డిగ్రీ, ఇంజనీరింగ్, ఓపెన్ యూనివర్శిటి డిగ్రీ, అగ్రి కల్చర్, ఆయుర్వేద డిగ్రీలు చేసినవారు, వారియొక్క ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఫొటో, ఓటరు కార్డులను ఫొటో తీసి వాట్సాప్ చేస్తే ఓటు నమోదు కు ఉచితంగా ఆన్‌లైన్‌లో చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపైన శాసనమండలిలో పోరాడే వ్యక్తికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో శివ, సుబ్బయ్య, పసుపులేటి ప్రవీణ్, జ్యోతి, శివ, ఉమ్మడిశెట్టి రమేష్, చంద్ర, హేమంత్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

జమ్మలమడుగు, నవంబరు 1, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మార్కుడివిక్టర్ ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జమ్మలమడుగు ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ముందుగా బాబా సాహెబ్ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోకు వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక కన్వీనర్ వెంకటస్వామి మాట్లాడుతూ కులాల మధ్య మతాల మధ్య చిక్కుపెట్టి, కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి రాజకీయ కుట్రలను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాలు తిప్పి కొట్టాలని ఆయన సూచించారు. అనంతరం సమత సైనిక్ దళ్ జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం ఓబులేసు మాట్లాడుతూ మతోన్మాధ, మనువాద పార్టీలకు బహుజన బిడ్డలు తగిన గుణపాఠం చెబుతాచని ఆయన హెచ్చ రించారు. కార్యక్రమంలో సమ సమాజ సమితి గౌరవ అధ్యక్షులు కె.దేవదానం, ప్రధాన కార్యదర్శి పట్నం అల్‌ఫెడ్, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రకాశం ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు నూర్‌బాషా, గండికోట బాషా, యోహాన్, విజయ్‌కుమార్, చంద్ర కుమార్, గంధం బాబు, అవిస శ్రీనివాసులు, గోపాల్ దాస్, ఏసుదాసు, తప్పక ఏసేపు పాల్గొన్నారు.

పోలీసులకు సేవా పతకాలు

కడప క్రైం, నవంబరు 1, ప్రభాతవార్త:

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం హోంశాఖ తరుపున ఆయా జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి అగ్నిమాపక శాఖ ఏపీఎస్సీ విభాగాల వారికి వివిధ క్యాటగిరిల్లో సేవా పతకాలు ప్రకటిస్తూ జాబితా ప్రకటించింది. ఇందులో భాగంగా జిల్లాలోని పలువురికి సేవా పతకాలు లభించాయి. వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, డి.బాల అంకయ్య(హెడ్ కానిస్టేబుల్) కు ఉత్తమ సేవా పతకం, ఆర్ఎస్సై కె.జయరామరాజుకు, ఏఆర్ఎస్సై శేషాద్రి, ఏఎస్సై మోహన్ బాబు, ఏఆర్ హెచ్‌సీ ఎ.శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుళ్లు టి.కె.ఉమా మహేశ్వర రావు, వీవీ రమణప్పలతో పాటు అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న ఫైర్‌మెన్ అన్వర్‌బాషాలకు సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

డాక్టర్ థామస్‌కు నివాళి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 31 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణానికి చెందిన డాక్టర్ థామస్(83) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన కొన్ని సంవత్సరాలుగా 1971 నుండి రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నందు చక్కటి వైద్యసేవలందించి మంచి వైద్యునిగా పేరొందారు. ఈయన తండ్రి డాక్టర్ శామ్యుల్ పేదల వైద్యులుగా పనిచేసి రైల్వేకోడూరు ప్రజలకు తన కుమారుడిని రైల్వేకోడూరుకు సభ్యులకు పరిచయం చేసి ప్రజాసేవలో నిరు పేదలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో తమ కుమారుడిని వైద్య సేవలను అందించే విధంగా నిరంతరం శ్రమించారు. డాక్టర్ థామస్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు నేపాల్‌లో ప్రొఫెసర్ గా, చిన్న కుమారుడు పంటి డాక్టర్‌గా, ఇద్దరు కుమార్తెలు విదేశాల్లో ఉద్యోగ నిమిత్తం ఉన్నారు. ఈయన మరణవార్త తెలుసుకొన్న రైల్వేకోడూరుకు రాజంపేట పార్ల మెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలతో పాటు రైల్వేకోడూరు తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్, కోడూరు మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్‌గౌడ్, రైల్వేకోడూరుకు చెందిన ప్రముఖులు ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు.

ఎంపి సమక్షంలోనే వైసిపి క్షత్రియ సంఘం నాయకులు బాహా బాహికి

రైల్వేకోడూరు, నవంబరు 31 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో ఇటీవల ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నియోజకవర్గ నాయకులతోను, వైసిపి శ్రేణులతోను ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. అయితే ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపి సమక్షంలోనే వైసిపికి చెందిన క్షత్రియ సంఘం నాయకులు బాహాబాహికి దిగినట్లు సమాచారం. అయితే ఎంపి ఒక్కసారిగా వారిరువురిని తీవ్ర స్థాయిలో మందలించి ఇది సభా సమయం కాదని, సమస్యలు ఉంటే ప్రత్యేకంగా తమ దృష్టికి తెచ్చి సర్దుబాటు చేసుకోవాలని, ఇలా బహిరంగంగా కార్యకర్తల సమావేశంలో జరిగితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది.

సాంకేతిక పరిజ్ఞానంతోనే భవిష్యత్తు

గాలివీడు, నవంబర్ 01 ప్రభాతవార్త

ప్రస్తుత జీవన విధానంలో ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని వైస్ ఎంపిపి మిట్టపల్లె లక్ష్మీదేవమ్మ పేర్కొ న్నారు. మంగళవారం మండల కేంద్రంలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో, సంభవ్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఎంపిడివో శేఖర్ నాయక్, మైనారిటీ నాయకులు ఎస్కేతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఆవశ్యకతను గుర్తించి అందుకు అనుగుణంగా నైపుణ్యాభి వృద్ధిని పొంపొందించుకున్నప్పుడే మహా నగరాలలో ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడవచ్చన్నారు. కార్యక్రమంలో వెలిగల్లు సర్పంచ్ జాకీర్ హుస్సేన్, సాంబ ఫౌండేషన్ సభ్యులు జయకుమార్, ఆష్రఫ్, కృష్ణమూర్తి, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

ఆలయాల మాణ్యాలూ అన్యాక్రాంతమే.. ఆక్రమణదారులకు ఆదాయం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రసన్న వేంకటేశ్వరస్వామికి భూములున్నాయి. పెనగలూరు మండలం సింగనమల, ఈటమాపురం, పొందలూరు గ్రామాలలోని ఆలయాలకు భూములున్నాయి. ఓబులవారిపల్లె మండలం, వై.కోట గుండాల నీలకంఠేశ్వరస్వామికి 60 ఎకరాలకు పైగా భూములున్నట్లు తెలుస్తోంది. మంగంపేట వద్ద ఉన్న నీరింపల్లె శ్రీ అభయాంజనేయస్వామికి ఆలయ మాన్యాలున్నాయి. ముక్కవారిపల్లె గ్రామ పంచాయతీ కొర్లకుంట క్రాస్ వద్ద ఉన్న ఉప్పరపేట గంగమ్మ తల్లి ఆలయానికి భూములున్నాయి. అదే విధంగా బొమ్మవరమ్మ గుడికి, శ్రీకృష్ణ దేవాలయాల కాలం నాటి భూములున్నాయి. మంగంపేట, రాఘవరాజుపురం, రెడ్డివారిపల్లె, కంపసముద్రం, అగ్రహారాలు బ్రాహ్మణులతో నిత్యపూజలతో కళకళలాడేవి. కోనేర్లు, సురభికుంటలు కనుమరుగయ్యాయి. అగ్రహార గ్రామాలు అడ్రస్ లేకుండా పోయాయి. వీటిని నమ్ముకున్న పూ

వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ట్రస్ట్ బోర్డు

బద్వేలు అర్బన్, నవంబరు 01 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని మంగళవారం దేవాదాయ శాఖ ఈవో రమేష్, ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రమేష్ శర్మ మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం శ్రీవారి కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తాదులందరికీ వివరించారు. పలువురు భక్తాదులందరూ భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి కాయా కర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తాదులందరికీ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ ప్రత్యేక అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు చిన్ని చెంచురత్నం, వర్రిరెడ్డి శివారెడ్డి, జయరామిరెడ్డి, ఆలయసిబ్బంది సాంబయ్య, రాజు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న మాజీ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో మంగళవారం మాజీ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ కె.వి.సుబ్బారావు, జ్యోతి దాల్‌మిల్ కొలిశెట్టి నాగరాజా, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, గుడుగుంట్ల ప్రసాద్‌తో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు శాలువాలతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. గత రెండు రోజుల క్రితం మాజీ ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో స్వామివారికి చేపట్టిన వెండి తొడుగు, తాళిబొట్లను స్వామివారికి అలంకరించడంతో స్వామివారి ప్రత్యేక అలంకారం భక్తులను ఆకట్టుకుంది.

ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అతవరణ దినోత్సవం

బద్వేలు అర్బన్, నవంబరు 01 ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, తులసి విజయ లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, నవంబరు 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని యావత్ ప్రజలందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు సైతం అర్పించి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఆయన త్యాగఫలమే ఈ రోజు రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మహనీయుల సేవలను ఎన్నటికీ మరువలేమని, ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో పయనించి వారి ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

– డా॥ ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి

బద్వేలు అర్బన్, నవంబర్ 01 ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, అప్పుడే విష జ్వరాలకు గురికాకుండా ఉంటారని నిర్వాణ హాస్పిటల్ డా॥ ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా 'వార్త' విలేకరితో వారు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు రోజు రోజుకూ అధికంగా వస్తున్నాయని, వాటి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు కన్పిస్తే ప్రాథమిక దశలోనే సంబంధించిన వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవడం వలన వెంటనే జ్వరాలు తగ్గుముఖం పడతాయన్నారు. అలాగే చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, వారికి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడిన వెంటనే నిర్లక్ష్యం వహించకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఇటీవల గత కొద్ది రోజుల నుండి ప్రతి రోజూ ఎక్కువ స్థాయిలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, కావున ప్రజలందరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షితంగా ఉండాలన్నారు. ప్రస్తుతం రోజు రోజుకూ వర్షాలు ఎక్కువగా పడుతున్నందున కాచి చల్చార్చి వడపోసిన నీటిని త్రాగడం మంచిదన్నారు. అలాగే ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు చేసుకోవాలన్నారు. ఆకు కూరలు, పాలు, గుడ్లు లాంటి పౌష్టికాహారాన్ని తరుచుగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.ప్రతి రోజూ తప్పనిసరిగా వ్యాయామం, నడక లాంటివి క్రమం తప్పకుండా చేయడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చని వారు తెలిపారు.

కనుల విందుగా కార్తీక దీపోత్సవం

కడప కార్పొరేషన్, నవంబరు 1, ప్రభాతవార్త:

దీపాన్ని జ్ఞానానికి, ఐశ్వర్యానికి మన జీవితంలో సుఖసంతోషాలకు ప్రతీకగా పరిగనిస్తారు. అటువంటి జ్ఞాన జ్యోతి ప్రతి ఇంటా వెలిగించాలనే సంకల్పంతో పవిత్ర కార్తీక మాసంలో చిన్మయా మిషన్ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం వైభవంగా జరుగుతుంది. మంగళవారం కడప మున్సిపల్ మైదానంలో సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ధి బుద్ధి సమేత శ్రీ మహాగణపతి స్వామి వారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. స్వామీజీలు రుద్రాభిషేకం చేశారు. పెద్దఎత్తున మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

చిట్వేలి, నవంబరు 31 ప్రభాతవార్త

అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్ క్రీడలకు చిట్వేలి మండల పరిధిలోని పోలపల్లె జిల్లా ఉన్నత పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో పాల్గొనే జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి తెలియజేశారు. రైల్వేకోడరులో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొని త్రోబాల్ క్రీడకు రాకేష్, సుకిత్, ప్రియాంక, పావని, సంధ్య, తేజ, అనూషలు, కబడ్డీ విభాగంలో ప్రియాంక, అనూషాలు వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు చెంగమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హరినాథ్, సుజాత, వెంకటేశ్వర్లు, పవనకుమారి, బాబు విద్యార్థులను అభినందించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

నేటి యువత అమరజీవిని ఆదర్శంగా తీసుకోవాలి

– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు

బద్వేలు అర్బన్, నవంబర్ 01 ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివన్నారు. ఆయన ప్రాణ త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిన వాస్తవాన్ని ఎవరూ మరువలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, దానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా నవంబరు 1వ తారీఖున జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన ఆ మహనీయుడు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి ఆటంకం కలగకూడదని, ప్రత్యేక రాష్ట్రం మన హక్కు, తెలుగు భాషను తెలుగు జాతికి అంకితం చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలందరూ ఒకటిగా ఉండాలని దృఢమైన సంకల్పం ఆలోచనతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష అనంతరం తన ప్రాణాలర్పించిన మహనీయుడని వారు ఆయన సేవలను కొనియాడారు.

అమరజీవి పొట్టిశ్రీరాములుకు నివాళి

దువ్వూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి మంగళవారం వాసవీ క్లబ్ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఆయన అనేక త్యాగాలు చేశారని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. నాగేంద్ర, సత్యనారాయణ, శివయ్య, కొప్పోలు కిశోర్, చంద్రశేఖర్, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె, నవంబరు 01, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌పై అవగాహన సదస్సును మంగళవారం వేంపల్లె మండలం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం ఆధ్వర్యంలో ఆశాడే, బేటీబచావో బేటీపడావో, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని విలేజ్ క్లినిక్‌లలో 24గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలకు వైద్యసేవల్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. డీపీఎం రమణారెడ్డి కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్ వైజరు వెంకట లక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గౌరమ్మకు పూజలు

వేంపల్లె, నవంబరు 01, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఐదు రోజుల పాటు కార్తీకమాస నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా గౌరమ్మను తయారు చేసి ప్రతిష్ఠించినట్లు తెలిపారు. కుంకుమపూజ చేశారు. సోమవారం శివపార్వతులను ఆకారంలో రంగవల్లులు గీసి లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, సెక్రెటరీ సంధ్యా రాణి, జాయింట్ సెక్రెటరీ నిర్మల, సభ్యులు నాగవాణి, మాధవి, లక్ష్మి, అనురాధ, శ్రీలత, మృదుల, శైలజ, సునీత, శ్రావణి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

5న మార్కెట్ చైర్మన్‌గా విశ్వనాథరెడ్డి ప్రమాణస్వీకారం

రామాపురం.నవంబర్ 01 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కర్ణపు విశ్వనాథరెడ్డి 5వ తేదీ శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సిపి క్యాంప్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు మండల కన్వినర్ గడికోట జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఎంపిపి కార్యాల యంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్కెట్ చైర్మన్‌తో పాటు 14 మంది కమిటి సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రమాణస్వీకారమహోత్సవ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ మంత్రి, వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, డిప్యూటి చైర్‌పర్సన్ జకియాఖానం, ఎంపి మిథున్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కడప జెడ్‌పిచైర్మన్ అమర్‌నాథరెడ్డి, మేయర్ సురేష్‌బాబుతో పాటు అన్నమయ్య జిల్లా శాసన సభ్యులందరు ఈ కార్యక్రమానికి పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

రామాపురం.నవంబర్ 01 ప్రభాతవార్త

ప్రజల నుంచి వచ్చే సమస్యలను గ్రామ సచివాలయ సిబ్బంది వెంటనే పరిష్కరించాలని ఎంపిడివో హైదర్‌వలి అన్నారు. మండలంలోని గువ్వలచెరువు సచివాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, ఉద్యోగులు హాజరుపట్టీని పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సచివాలయంకు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

7వ తేదీలోపు ఓటు హక్కు నమోదు చేసుకోండి

–జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 01 ప్రభాతవార్త

గ్రాడ్యుయేట్ మరియు టీచర్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు సంబందించి ఈ నెల 07వ తేదీ లోపల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రాడ్యుయేట్ మరియు టీచర్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు సంబందించి ఓటు హక్కు నమోదు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులయిన పట్టభద్రులు ఉపాధ్యాయులును ఓటు నమోదుకు అవకాశం ఉందని ఓటు నమోదు చేయించాలని వివిధ రాజకీయ ప్రతినిధులకు సూచించారు. ఈ నెల 7వ తేదీ వరకు ఓటర్లు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఓటు నమోదుకు వచ్చిన దరఖాస్తును పక్కాగా వెరిఫికేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాయచోటి, మదనపల్లె, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, టిడిపి శ్రీనివాసులు నాయుడు, జనసేన రియాజ్, శ్రీనివాసులు, కాంగ్రెస్ అల్లాబకస్, బిఎస్‌పి యుగందర్, సిపిఎం రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజిలేక రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగునీరు

రాయచోటి రూరల్.నవంబర్ 01 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం 22వ వార్డులో గల హెచ్ఎం డిగ్రీ కళాశాల వీధిలో డ్రైనేజి సక్రమంగా లేక మురుగు నీరు, వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారు. ముఖ్యంగా మురుగు నీరు రోడ్డు పై ప్రవహించడంతో ఈనీటిలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటికి తోడు ఈగలు, దోమలు అభివృద్ధి చెంది ప్రజలను కాటువేస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. మున్సిపల్‌శాఖాధికారులు కనీసం బ్లీచింగ్ చల్లకపోవడం మురుగునీటిని తొలగించకపోవడం ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. ఈవిషయమై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఖుద్దూస్ రెహ్మాన్, మస్తాన్‌లు అధికారులు చర్యలు తీసుకోకపోతే కలక్టరేట్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఏపీ అవతరణ దినోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, నవంబర్ 1, ప్రభాతవార్త:

ఆర్యవైశ్య సభ కార్యవర్గం వారు మంగళవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సభ్యు లందరూ ర్యాలీగా మేళ తాళా లతో బయలుదేరి లైట్‌పాలెం సెంటర్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి సుబ్ర మణ్యం, కోశాధికారి శంకర్‌బాబు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్ పోటీల్లో రాజంపేట కేంద్రియ విద్యాలయం బాలిక ప్రతిభ

4వ స్థానం కైవసం

రాజంపేట అర్బన్, నవంబరు 31 ప్రభాతవార్త

జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో రాజంపేట కేంద్రియ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న పి.గురుతేజిత ప్రతిభ చాటింది. గత నెలలో భోపాల్‌లో 51వ కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్‌మీట్ జరిగింది. హైదరాబాదు రీజియన్ నుంచి గురుతేజిత పాల్గొంది. హైజంప్‌లో రాణించింది. 400, 800 మీటర్ల పరుగు పందెంలో జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలిచింది. గతనెల 15 నుంచి 19 వరకు భోపాల్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ మేరకు గురుతేజితకు మెడల్ కూడ ప్రధానం చేశారు. మంగళవారం ప్రశంసాపత్రాన్ని కూడ పంపారు. స్థానిక శాప్‌కోర్సు హరికృష్ణంరాజు, తన తల్లి పర్యవేక్షణతోనే తాను జాతీయ స్థాయిలో ప్రతిభ చాటానని గురుతేజిత పేర్కొంది. త్వరలో జరగనున్న జాతీయ పోటీలకు మరింతగా రాణించేందుకు కృషి చేస్తానన్నారు.

పదోన్నతులు కల్పించాలని ఎంపీకి వినతి

ఓబులవారిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్లను ఏపీ ఎండీసీ మంగంపేట ఔట్‌సోర్సింగ్ అండ్ శిక్షణ పోరాట కమిటీ నాయకులు రైల్వేకోడూరు వైసీపీ కార్యాలయంలో కార్మిక నాయకులు వినతిపత్రం అందించారు. అందుకు స్పందించి పదోన్నతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే కొరముట్ల, ఎంపీ మిథున్ ఇరువురు సానుకూలంగా స్పందించి సహకరిస్తామన్నారు. సంస్థ పనులపై ఎండీ ఇతర దేశాలకు వెళ్లడంతో ఏమీ చెప్పలేకున్నామని ఆయన వచ్చిన తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి పదోన్నతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, చౌడవరం శంకరయ్య, వర్కర్స్ యూనియన్ నాయకులు బండారు భాస్కర్, జేఏసీ కన్వీనర్ వెంకటేష్, యూనియన్ జనరల్ సెక్రటరీ మారదాసు సుబ్బరాయుడు, కమిటీ నాయకులు ఎం.చంద్రశేఖర్, దానమయ్య, రమణయ్య, దేవకుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం

– ప్రమాదాలను అరికట్టాలంటున్న ప్రజలు

ఓబులవారిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె సినిమా హాలు పరిధిలో ఉన్న పంచాయతీ మోటటారుకు చెందిన విద్యుత్తు వైర్లు మారుమూల ఉండడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్తు స్తంబాలు లేకపోవడంతో మోటారుకు చెందిన పైపు లైను కేబుల్ వైరు నేల నుంచి తీయడంతో పలుచోట్ల అతుకులు ఉండడం వల్ల ఎక్కడ పాదాచారులు, చిన్నపిల్లలు వైర్లను అంటు కుంటే, లేక తొక్కినా ప్రాణాపాయం ఉంటుందని కావునా విద్యుత్తు అధికారులు స్తంభాలు ఏర్పాటు చేసి పొంచి ఉన్న ప్రమాదాలు అరికట్టాలని కోరుతున్నారు.

18న అమర్‌నాథ్‌రెడ్డి తిరుమల పాదయాత్ర

రాజంపేట అర్బన్, నవంబరు 31 ప్రభాతవార్త

జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధికి 20వ మహా పాదయాత్రను చేపట్టనున్నారు. అన్నమయ్య నడిచిన దారిలో వెళ్లనున్నారు. ఈనెల 18న ఆకేపాడులోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణం, పూజల అనంతరం పాదయాత్రకు శ్రీకారం చుడతారు.పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ ఫలాలు

–వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి

రాయచోటి టౌన్.నవంబర్ 01 ప్రభాతవార్త

అర్హులయిన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ ఫలాలు అందుతాయని మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథరామిరెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం 14వ వార్డు 10వ సచివాలయం నందు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలమేరకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు (ఓపిఎస్) పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయం విఆర్‌వో మన్నెల అడ్మిన్ భాగ్యలక్ష్మీలతో కలసి ప్రజలకు పట్టాలు పంపిణీ చేశారు. మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న ఏజి గార్డెన్ నందు విద్యుత్ నీటి సమస్యలు ఉన్నట్లు అక్కడ నివాసులు వారి దృష్టికి తేవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులయిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందడంలో సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు భాద్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరాలన్నదే రాష్ట్రంలో సిఎం జగనన్న రాయచోటిలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ప్రజలు కూడా వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఏజి గార్డెన్‌లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, సంబందిత అధికారులు ద్వారా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అనురాధ, మహిళాపోలీస్ నిహారిక, మహేశ్వర్‌రెడ్డి, అశోక్‌తోపాటు వాలంటీర్‌లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

పోట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి

రాయచోటి.నవంబర్ 01 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకుని భావితరాలు ముందుకు పోవాలని రాయచోటి పట్టణం సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ సుధాకర్

త్రాగునీరు కోరే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది

ప్రతి కుటుంబానికి, సురక్షిత మంచినీరు కోళాయిని అందుబాటులోకి తీసుకురావాలి

గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ. ఎం.సి. వీరన్న

కడప, నవంబర్ 1 ప్రభాతవార్త :

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామీణ గృహానికి త్రాగునీటి కొళాయి అందించాలనేదే లక్ష్యం అని గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ. ఎం సి వీరన్న అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలోని డిపి ఆర్ సి జల్ జీవన్ మిషన్ పథకం ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజెన్సీ (ఐఎస్ఏ) సహాయక సంస్థలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ. ఎం.సి. వీరన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ ఇంటింటికి కుళాయిల ద్వారా త్రాగునీటిని ఏర్పాటు చేయడం లక్ష్యం అన్నారు. లక్ష్యాలను సకాలంలో అధికమించడానికి ఐఎస్ఏ (ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజన్సీ) లు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసే లక్ష్యాలను సాధించాలని అన్నారు. సురక్షిత మంచినీరు కొళాయి లను మొదటిగా అన్ని గ్రామంలో గల సామాజిక భవనాలకు, పాఠశాలలకు, పంచాయితీ భవనాలకు, అంగన్వాడి భవనాలకు, ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. స్థానిక ప్రజల యొక్క యాజమాన్యం, భాగస్వామ్యమును అభివృద్ధి రూపాలలో ఉండే విధంగా ప్రేరణ కల్పించాలని అన్నారు. ప్లంబింగ్, విద్యుదీకరణ, నీటి నాణ్యత యాజమాన్యం, నీటి పరిశుద్ధీకరణ, నిర్మాణం, నిర్వహణలకు అవసరమైన నైపుణ్యాలను కలిగిన మానవ వనరులను సురక్షిత దిశగా మెరుగుపరచాలన్నారు. సురక్షిత మంచి నీరు యొక్క అవసరములు, లబ్ధిదారుల భాగస్వామ్యం అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జల్ శక్తి అభియాన్ పథకం కింద నీటి సంరక్షణ పనులు చేపట్టి ఉపాధి హామీ పథకం లో కూలీలకు అనేక పనులు, పని దినాలు కల్పించి

ఉపాధిని కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటి కొళాయిని ఏర్పాటుచేసి జల్ జీవన్ మిషన్ పథకం విజయవంతం చేయాలని చెప్పారు. జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నీటి మౌలిక సదుపాయాలలో ప్రణాళిక రూపకల్పన, అమలు, నిర్వహణ నిర్వహించడం కోసం ప్రజలను, కమ్యూనిటీలను సమీకరించడంలో భాగస్వాములుగా ఐఎస్ఏలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఐఎస్ఏలు గ్రామపం చాయతీ ద్వారా ఏర్పాటు చేయబడిన నీరు, పారిశుద్ధ్య కమిటీ, దాని కార్యకర్తల సామర్థ్యాలను పెంపొందించడానికి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కులాయి ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీటిని అందించాలని అన్నారు. ఓయెంట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి వీరస్వామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐఎస్ ఏ లకు జల్ జీవన్ మిషన్ పథకం యొక్క ప్రాధాన్యతను, అవసరాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ప్రసన్నకుమార్, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ రాణి, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈలు, డిఈలు, ఏఈలు, ఐ ఎస్ ఏ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భూఆక్రమాలపై ఆధికారులు చర్యలు తీసుకోరా

కోమరా వెంకటసరసయ్య

ఒంటిమిట్ట అక్టోబర్31 ప్రభాతవార్త:

నియెజకవర్గంలోని రాజంపేట నందలూరు, ఒంటిమిట్ట రెవిన్యూ పరిదిలోని భూములు వైకాపా, ఇతర పార్టీ నాయకులుభూ ఆక్రమాలకు పాల్పడుతున్న ఆధికారులు చర్యలు తీసుకోరా ఆన్ని రాష్ట్ర కల్లు గీత కార్మికులు కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకట సరసయ్య ప్రశ్నించారు. స్థానిక హరితా హాటల్‌లో ఆయన విలేకరులతో మాటాడ్డారు. ఆక్రమదారులు ఇష్టానుసారంగా భూ ఆక్రమాణలు చేస్తు వుంటే రెవెన్యూ ఆదికారులలో ఎటువంటి చలనం లేదని తెలిపారు. నంద లూరు మండలానికి చెందిన వైకాపా నాయకుడు ఒకరు భూఆక్రమాలను నిరోదించాలని ఆన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి పాత్రికేయులకు తెలియజేయడం జరిగిందన్నరు. ఆక్రమణదారులకు మద్దతుగా రెవిన్యూ సిబ్బంది వ్యవహరిస్తున్నతీరు హేయమైనదని తెలిపారు. ఒంటిమిట్ట పోలం పరిదిలోని ఒక సర్వేనెంబర్‌లోని 5ఎకరాల భూమిని సుబ్రమణ్యం ఆనే వ్యక్తికి ఆన్‌లైన్‌లో ఎక్కి ంచారన్నారు.ఆతను ఈ మండలానికి చెందిన వ్యక్తి కాదన్నారు. మండలంలోని పెన్నపేరూరు, జోకులపల్లి, చింతరాజుపల్లి, నడింపల్లి, రాచగుడిపల్లిలో వందల ఎకరాలు ఆన్యాక్రాంతమ య్యాయని తెలిపారు.ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు హరినాథ్‌రెడ్డి, వినోద్‌రెడ్డి తెలిపారు.

పొట్టి శ్రీరాముల సేవలు మరువలేనివి

ముద్దనూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాముల సేవలు మరవలేనివని ముద్దనూరు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేరుశెనగ విత్తన కాయలు మంజూరు

పిటిఎం, నవంబర్ 1 ప్రభాతవార్త:

తంబళ్ళపల్లె నియోజకవర్గం పెద్దతిప్పసముద్రం మండలానికి 108క్వింటాళ్ళ రాయితీ వేరుశెనగ విత్తనకాయలు మంజూరైనట్లు ఏఓ ప్రేమలత తెలిపారు. రబీ సీజనల్లో వ్యవసాయ బోర్ల వద్ద సాగు చేసే రైతులు సౌకర్యార్థం ఈ విత్తనకాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. 30కిలోల బస్తా రూ.1545లు అన్నారు. వీటిని అధికారుల ఆదేశాల మేరకు పంపిణీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ఎర్రగుంట్ల, అక్టోబర్ 31

ప్రభాతవార్త :

ఎరగుంట్ల పట్టణం ప్రకాశ్ నగర్‌లో మంగళవారం సాయంత్రం జమ్మలమ డుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముందుగా ప్రకాశ్నగర్లోని చర్చికి వెళ్లి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రార్థన చేశారు. తర్వాత ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా మాత్రమే ప్రభుత్వ పథకాలు ఇచ్చారని ,కానీ మన జగనన్న ప్రభుత్వంలో ఇటువంటి కమిటీలు గానీ బ్రోకర్లు గానీ లేకుండా నేరుగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎర్రగుంట్ల మండల ఇన్ ఛార్జ్ ఎం సురేంద్రనాథ్రెడ్డి, తమ్మిశెట్టి బాలయ్య, వార్డు కౌన్సిలర్లు ప్రశాంత్, రవి ప్రకాశ్,డేవిడ్,మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్,ఆర్ ఐ సాంబశివారెడ్డి,ఏఆర్వోలు,సచివాలయ సిబ్బంది,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న ధ్యేయం

- వైఎస్. అవినాష్‌రెడ్డి



జడివానలో ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న ఎంపి అవినాష్‌రెడ్డి,

చక్రాయపేట, నవంబర్ 1ప్రభాతవార్త:

పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించి వారిని ఆర్థికంగా ఆదకొని వారిముఖాల్లో ఆనందాన్ని చూడడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సురభి గ్రామం పాత నాగలగుట్టపల్లె, సురభి అగ్రహారం, ఎస్. వడ్డేపల్లెల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వచ్చారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన తక్షణం స్పందించి అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వచ్చారు. అలాగే జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మఒడి, విద్యాదీవెన రైతు భరోసా పింఛన్లు చేయూత తదితర పథకాలను వివరిస్తూ ఆ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత మేర లబ్ది చేకూరిందో వివరిస్తూ వచ్చారు. అలాగే వీధుల్లో సిసి రోడ్లు వేసి డ్రైనేజి కూడా పరిష్కరించాలని మూడు నెలల లోపల సమస్య పరిష్కారం కావాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన పాత నాగులగుట్టపల్లె అంగన్వాడీ సెంటర్‌లో అంగన్వాడీ వర్కర్లకు మొబైల్లు పంపిణీ చేశారు. సురభి అగ్రహారం అంగన్వాడీ సెంటర్‌లో లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ పద్మావతమ్మ, సూపర్‌వైజర్ హైమావతి, అంగన్వాడీ వర్కర్ ధనమ్మలు, చిన్నారులు ఆయనకు స్వాగతం పలికిన అనంతరం వారు ఏర్పాటు చేసిన గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొని గర్భవతులను ఆశీర్వదించి సారె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, ఓబుల్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యుడు శివప్రసాద్ రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, సింగల్ అధ్యక్షుడు సురేష్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, మండల బిసి కన్వీనర్ శ్రీనివాసులు, పార్టీ నేతలు ఊటుకూరు మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, సురేష్‌బాబు, తహశీల్దార్ రాజ సింహం నరేంద్ర, ఎంపిడివో శివారెడ్డి, ఎంఈవో రవీంద్రనాయక్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

పోరుమామిళ్ళ రూరల్,

నవంబర్ 1ప్రభాతవార్త:

రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన దండూరి మహాలక్షమ్మ అను మహిళకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. రెడ్డికొట్టాలకు సమీపంలోని జగనన్న కాలనీ దగ్గరలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కుటుంబానికి ఈ బర్రనే ఆధారమని, ప్రతిరోజూ ఈ బర్రె ఇచ్చిన పాలను అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నానని, లక్ష రూపాయలు విలువైన బర్రె మృతి చెందడంతో తన కుటుంబ ం రోడ్డు పాలైందని బాధిత మహిళ వాపోయింది. విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత మహిళ కోరుతున్నారు.

జేఎన్‌టీయూ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ రాజు, తదితరులు.

పులివెందుల రూరల్, నవంబరు 01, ప్రభాతవార్త :

పులివెందుల జేఎన్‌టీయూ కళాశాలలో అక్టోబరు నెలలో నిర్వహించిన బీటెక్ ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ సప్లిమెంటరీ (ఆర్20) పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజు తెలిపారు. ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిఏతులైన ప్రొఫెసర్ కె.త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధాకృష్ణలను ప్రిన్సిపల్, వైస ప్రిన్సిపల్‌లు అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్‌సైట్‌లో పొందు పరిచామని విద్యార్థులు పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజు,తదితరులు అభినందించారు.

నేడు పోలిశెట్టిపల్లె, హరిజనవాడ, కోమటిపేట. గాజులపేటలలో గడప గడప కార్యక్రమం

చక్రాయపేట, నవంబర్ 1ప్రభాతవార్త:

చక్రాయపేట మండలం సురభి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం 6 గంటలకు పోలిశెట్టిపల్లె హరిజనవాడ, కోమిటిపేట, గాజులపేటలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సిపి మండల పరిశీలకుడు నందారపు చెన్నక్రిష్ణారెడ్డి, కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టన రోజు నుండి ఇప్పటి వరకు ప్రతి కుటుంబానికి అందవలసిన ప్రభుత్వ పథకాలు ఎంత మేరకు అందాయని, సాకేతిక సమస్య వల్ల ఇంకా ఎకరికైనా అందకుండా ఉన్నాయా అనే ప్రజా సంక్షేమ అ ంశాలపై నాలుగుపల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి గడప గడప ఎంపి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, ఎంపిపి, జడ్పీటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండలంలోని వైఎస్సార్ సిపి ముఖ్య నాయకులు పాల్గొనాలని తెలియజేశారు.

రాయలసీమ సత్యాగ్రహం కరపత్రాలు విడుదల

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 1ప్రభాతవార్త:

స్థానిక నాగార్జున ఐటిఐ కాలేజీ నందు నవంబర్ 16వ తేదీ విజయవాడలో జరిగే రాయలసీమ సత్యాగ్రహం కరపత్రాలు విద్యార్థులతో కలిసి రాయలసీమ పరిరక్షణ అధ్యక్షులు రాయలసీమ దళిత సంఘం నాయకులు అప్పపాగుల, రాయలసీమ విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీహరిలు కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలేజీ ఆవరణ నందు విద్యార్థులతో జరిగిన సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందే కోస్తాంధ్ర నాయకులకు రాయలసీమకు జరిగిన ఒప్పంద పత్రమని ,కానీ దీనిని 70 ఏళ్లు పూర్తి అయినా, ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని, రాయలసీమలో రాజధాని ఉండి ఉంటే విద్యార్థులు చదువుకున్న తర్వాత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలకు వలస పోకుండా రాయలసీమలోనే ఉద్యోగ అవకాశాలు పొందేవారని, కానీ ఇప్పుడు పొట్ట చేత పట్టుకొని వివిధ రాష్ట్రాలకు వెళ్లి బతకాల్సిన పని ఉందని ఇది దారుణమని విమర్శించారు. రాయలసీమ నుండి ముఖ్యమంత్రి ప్రధాన మంత్రులు రాష్ట్రపతులు అయినా కూడా రాయలసీమకు న్యాయం జరగలేదని, ఎవరు ముఖ్యమంత్రి అయినా రాయలసీమకు అనాదిగా అన్యాయం జరుగుతూనే ఉందని చంద్రబాబునాయుడు అమరావతి అంటే జగన్ విశాఖపట్నం అంటున్నారని ఇక రాయలసీమను పట్టించుకుంటే నాథుడు ఎవరని దీనికి పరిష్కారం రాయలసీమ రాష్ట్రమే అని తెలియజేశారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

- డా॥ చంద్రహాస రెడ్డి

కాశినాయన, నవంబరు 01

ప్రభాతవార్త :

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో సివియర్ పోషకాహార లోపం ఉన్న పిల్లలను నేషనల్ పునరావాస కేంద్రంలో చేర్పించి వారి పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, 104 వాహనం ద్వారా 64 రకాల మందులు, 14 రకాల పరీక్షలు అందుబాటులో ఉండాలని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడ్లర్లను డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి ఆదేశించారు. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వారు పర్యటించి అక్కడ ఉన్న గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా, లేదా అని పరిశీలించడం జరిగింది. ఫిజీషియన్ కాన్సెప్ట్ పై అమరావతి నుండి టీం సభ్యులు పర్యవేక్షణకు ఈ నెల 3, 4 తేదీలలో కడప జిల్లాకు వస్తున్నారని తెలియజేశారు. హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు మరియు ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రశాంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరాయుడు, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి బాలయ్య, నాగమణి, వైద్య సిబ్బంది, సచివాలయ అబ్జర్వర్ చంద్రశేఖర్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, సిహెచ్‌వోస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి



సంక్షే మ పథకాలగురించి తెలియజేస్తున్న ఎమ్మెల్యే మేడా

ఒంటిమిట్ట, నవంబర్1 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోనిపేన్నపేరూరు, గోల్లపల్లి పంచాయితీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన ఆందిస్తున్నరని జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. కుల మత పార్టీ ఆనే విబేదాలు లేకుండా పాలన ఆందిస్తున్నరన్నారు. ప్రభుత్వం ఆందించే సంక్షేమపథకాలను ఆర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆందేలా చూడాలనిగ్రామాల్లో నీళ్ళు రోడ్లు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సంబందిత ఆదికారులకు సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్‌లు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఎంపిడిఓ కుమార రంగయ్య, మండల వైకాపా నాయకుడు కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, ఓబుల్‌రెడ్డి, నాయకులు కట్టానారాయణ, ప్రబాకర్‌రాజు, సర్పంచ్ శివనారాయణ, టక్కోలి శివారెడ్డి,గజ్జల శ్రీనివాసులరెడ్డి, రఘురాంరెడ్డి,మండల ఆధికారులు. నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 1ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తిలు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంకు పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సి. బాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ పులివెందుల

పులివెందుల రూరల్,

నవంబరు 01,

ప్రభాతవార్త :



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల ప్రజల సహకారంతోనే ప్రభుత్వం సంకల్పించిన స్వచ్ఛ పులివెందుల కల సాకారం అవుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ కమీషనరు వి.వి.నరసింహారెడ్డితో కలిసి పట్టణంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో స్వచ్ఛ పులివెందుల కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్‌లో ప్రేయర్ సమయంలో కానీ, తరగతి గదిలో కానీ టీచర్ల చేత పిల్లలకు తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి పురపాలిక చెత్త సేకరణ వాహనాలకు అందించాలని తెలిపారు. పిల్లల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియజేసేలా ప్రతి స్కూల్ నందు ఈ కార్యక్రమంపై వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించాలని, పోటీ పరీక్షలలో గెలుపొందిన వారికి మున్సిపల్ కౌన్సిల్ తరపున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి స్కూల్‌లో ఏర్పాటు చేసి స్వచ్ఛ పులివెందులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో పొట్టిశ్రీరాములు కృషి వెలకట్టలేనిది

పులివెందుల రూరల్, నవంబరు 01, ప్రభాతవార్త :

భాషా సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో అమరజీవి పొట్టి శ్రీరాములు కృషి వెలకట్టలేనిదని పులివెందుల అర్బన్ సీఐ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పులివెందులలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి, కమీషనరు నరసింహారెడ్డి, ఎస్సై చిరంజీవి, తదితరులు ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ రాజు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా రాష్ట్ర ప్రజల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు.

వైఎస్సార్ లైఫ్ టైమ్ అచ్యూమ్ మెంట్ అవార్డు అందుకున్న రిషివ్యాలీ స్కూల్

సామాన్య రైతుకు వైఎస్సార్ అచ్యూవ్‌మెంట్ అవార్డు

రాయచోటి.నవంబర్ 01 ప్రభాతవార్త

విద్యారంగంలో విశేష కృషి చేసిన సేవలకు ప్రతిష్టాత్మక విద్యా సంస్థ రిషివ్యాలీ స్కూల్‌కు వైఎస్సార్ లైఫ్ టైమ్ అచ్యూవ్ మెంట్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రరాష్ట్రం అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రిన్సిపల్ డా.అనంత జ్యోతి అందుకున్నారు. మదనపల్లెలో 1931లో జన్మించిన ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త జె.క్రిష్ణమూర్తి ఈ పాఠశాలను స్థాపించారు. పాఠశాల 400 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఈ పాఠశాలలో 4వ తరగతి నుంచి 10+2 వరకు చదువుకునే అవకాశం ఉంది. ఐసిఎస్‌సి సిలబస్‌లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉంటుంది. 360 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కలదు. 60 మందికి పైగా టీచర్లు ఉన్నారు. ఇక్క సీటు రావడాన్ని స్టేటస్ సింబల్‌గా బావిస్తారు. ఇందిరాగాంధి, తన కుటుంబ సభ్యులు, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, మేనకాగాంధీలతో కలసి స్కూల్‌ను సందర్శించారు. మేనకా గాంధీ కుమారుడు వరుణ్‌గాంధీ ఈ స్కూల్ విద్యార్థినే. 2008 ఆగస్టు 26న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కూడా ఈ స్కూల్‌ను సందర్శించరు. ప్రపంచ వ్యాప్తంగా ఈ స్కూల్‌కు ఎందరో అభిమానులు కూడా ఉన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ఇక్కడ ప్రత్యేకత. చదువంటే భయమన్నదే లేకుండా సాగుతోంది. విద్యార్థులు ఇస్టాఇష్టాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ఈ స్కూల్‌కు అనుబందంగా రిషివ్యాలీ రివర్ స్కూల్ కూడా 46 సంవత్సరాలుగా దేశ విదేశాలలో నిశ్శబ్ద విప్లవం సాగిస్తోంది. వివిధ ప్రాంతాలలో గ్రామీణ పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల అనేక సంవత్సరాలుగా ఎడ్యుకేషన్ వరల్డ్ ద్వారా దేశంలోనే నంబర్ 1 రెషిడెన్సియల్ స్కూల్‌గా గుర్తింపు పొందింది. ఈ పాఠశాల దేశ వ్యాప్తంగా మరియు విదేశాల నుంచి వేలాది